## విద్యుత్ ఉద్యోగులకు రావాల్సిన డిఏ బకాయిలను

# వెంటనే ఇవ్వాలి

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్
- నెల్లూరు రీజినల్ సెక్రటరీ షేక్ జాకీర్ హుస్సేన్
- కోవూరు విద్యుత్ శాఖ కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ
- ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు



**నెల్లూరు,జనవరి 20,(నవభూమి)::**రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో అనేక మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని.. విద్యుత్ శాఖ ఉద్యోగులకు రావాల్సిన డిఏ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు జిల్లా రీజినల్ సెక్రెటరీ షేక్ జాకీర్ హుస్సేన్ కోరారు.నెల్లూరు జిల్లాలోని కోవూరులో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ సభ్యులను ఎనుకున్నారు.ఈ కమిటీలో చీఫ్ అడ్వైజర్ గా పిసి మస్తాన్, డివిజనల్ ప్రెసిడెంట్ గా ఎన్ సురేంద్ర,డివిజనల్ సెక్రెటరీ గా ఎన్ దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి రామయ్య,ట్రెజరర్ గా ఏ ముని శ్రీనివాసులు,వైస్ ప్రెసిడెంట్లుగా బివిఎస్ సురేష్,జి నాగేశ్వరరావు, బి కృష్ణారెడ్డి, పి సుధాకర్, కేటీ మహేష్, డి పోలయ్య,డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా జి వాసుదేవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ షావుల్ హమీద్, అసిస్టెంట్ డెవిల్ సెక్రెటరీలుగా ఏ నర్సయ్య, కె శ్రీనివాసులు, టి సుమన్, కె సుధాకర్, ఎస్.కె మహబూబ్ బాషా, ఏవి రమణయ్య,జే సుధాకర్ లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు జిల్లా రీజినల్ సెక్రెటరీ షేక్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ సిఐటియు అనుబంధంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పనిచేస్తుందన్నారు.కోవూరు నియోజకవర్గంలో పని చేస్తున్న విద్యుత్ శాఖ ఉద్యోగుస్తులను యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ లో కొంతమంది ఉద్యోగస్తులను నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగింది అన్నారు.విద్యుత్ శాఖలో సర్వీస్ కి మించి ఉద్యోగం నిర్వహిస్తున్నప్పటికీ.. సర్వీస్ని పట్టి వారిని గుర్తించి పదోన్నతులు ఇవ్వాలని కోరారు.విద్యుత్ శాఖ మంత్రి స్పందించి సీనియర్ ని బట్టి పదోన్నతులు ఇవ్వాలని.. అలాగే రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి,ఆస్తి పన్నులు

# వసూళ్లు చేపట్టండి








## జీవో నెంబర్ 223ను

# రద్దు చేయాలి

ఎస్టియు




**ఎమ్మిగనూరు, జనవరి 20(నవభూమి):** జీవో నెంబర్ 223 ను రద్దుచేసి రాష్ట్రంలో అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్స్ గా పదోన్నతులు కల్పించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే. జనార్ధన, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడివన్న అధ్యక్షతన ఎమ్మిగనూరు ఎస్ టి యు ప్రాంతీయ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన తాలూకాస్థాయి ముఖ్య నాయకుల సమావేశం నకు హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే. జనార్ధన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన స్కూల్ అసిస్టెంట్లు జూనియర్ లెక్చరర్ పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని గత 22 సంవత్సరాల నుండి జూనియర్ లెక్చరర్ ప్రమోషన్స్ పొందలేదన్నారు. 2002 వ సంవత్సరం నందు జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్ చివరిసారిగా ఇవ్వడం జరిగిందని, కావున వెంటనే జూనియర్ లెక్చర్స్ ప్రమోషన్స్ రాష్ట్రంలో కల్పించాలని యన ప్రభుత్వాన్ని కోరారు. జూనియర్ లెక్చరర్ ప్రమోషన్లకు అడ్డంకిగా ఉన్న జీవో నెంబర్ 223ను వెంటనే రద్దు చేయాలని కోరారు.త్వరలో నిర్వహించబోయే బదిలీలలో 2023 నందు పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలన్నారు.టిఐఎస్ నందు ఉన్న లోపాలను వెంటనే సవరించాలని, టిఐఎస్ నమోదుకు మరికొంత సమయం పొడిగించాలన్నారు.పి.ఎస్ హెచ్ఎం మరియు స్కూల్ అసిస్టెంట్లకు సబ్జెక్టు కన్వర్షన్ కు మరొక సారి అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 2లక్షల మంది ఉపాధ్యాయులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికులకు చెల్లించవలసిన 21 వేల కోట్ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వపు కార్యదర్శులు బసవరాజు, ప్రసన్నరాజు, రాష్ట్ర కన్వీనర్లు బాబయ్య, యల్లప్ప, చంద్రశేఖర్, ఎర్రి స్వామి, ఈరన్న జిల్లా కార్యదర్శులు నాగరాజు మరియు రామచంద్ర, నాయకులు సురేష్,శేఖర్, బుట్టా శంకర్,శీలప్ప, రాఘవేంద్ర, చిన్నతిమ్మన్న పాల్గొన్నారు.

## పంగిడిగూడెం డి-ఫారం భూమి లబ్ధిదారులకు న్యాయం చేయాలి



# దెందులూరులోని పలు ఆలయాల్లో పూజలు చేసిన ప్రజా సేవకుడు డిపిఆర్



**దెందులూరు. జనవరి 20 నవభూమి** అయ్యప్ప మాల ధరించి శబరిమల యాత్ర 8 ట్రిప్పులు పూర్తిచేసుకుని అయ్యప్ప స్వాములు అందరిని సంతోషంగా వాళ్ల గమ్యస్థానం కి చేర్చి వాళ్లతో సన్మానాలు చేయించుకొని దెందులూరు చేరుకొని దెందులూరు బస్టాండ్ సెంటర్లో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం లో యాత్ర కి వెళ్లే ముందు టూరు వెళ్లి వచ్చిన తర్వాత కంపల్సరిగా దేవుని కనిపిస్తానని డి పి ఆర్ అన్నారు. ప్రత్యేక పూజలు చేసి అంతా మంచి జరిగిందని స్వామిని వేడుకొని అలాగే 2025 వ సంవత్సరంలో కూడా ప్రజలందరినీ చల్లగా దీవించి డ్రైవర్ల అందరిని చల్లగా కాపాడాలని ఎక్కడికైనా ఏ ఆటంకులు జరగకుండా ఏ ఇబ్బందులు రాకుండా చల్లగా దీవించి కాపాడాలని కోరుకుంటుని వెంకటేశ్వర స్వామి కి దెందులూరు ప్రజా సేవకుడు ధరణికోట పోతురాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోతునూరులో పారిశుద్ధ నిత్య సహాయమాత మహెూత్సవాలు



**దెందులూరు జనవరి 20 నవభూమి:** మండలంలోని పోతునూరు గ్రామంలో ఉన్న పరిశుద్ధ నిత్య సహాయమాత మహెూత్సవాలు జనవరి 23 తేదీ నుండి 10 వ దేవాలయ ప్రతిష్ట వార్షికోత్సవ నిర్వహిస్తున్నామని పోతునూరు సంఘ పెద్దలు తెలిపారు. పరిశుద్య నిత్య సహాయ మాత మహెూత్సవాలకు పతాక ఆవిష్కరించేందుకు దైవజనులు పోతునూరు విచారణ గురువు రెవరెండ్ రాయరాల ప్రకాష్ రావు. మరియు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ అమ్మన్ రాజా. ఫాదర్ మోజస్, నత్త జోసెఫ్ ఎం రాజు రాజేష్ లతోపాటు ముఖ్యఅతిథిగా ఏలూరు ఆర్.సి.యం విచారణ గురువు డాక్టర్ పొలిమేర జయరావు ఆధ్వర్యంలో దివ్య బలి పూజ నిర్వహిం చడం జరుగు తుందని పోతునూరు విచారణ గురువు రెవరెండ్ తంబి రంజల తెలిపారు





## పంగిడిగూడెం డి-ఫారం భూమి

# లబ్ధిదారులకు న్యాయం చేయాలి

◆ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

**దెందులూరు జనవరి 20 నవభూమి** ద్వారకాతిరుమల మండలం పంగిడిగూడెం డి ఫారం భూమి లబ్ధిదారులకు న్యాయం చేయాలని, వారి పేరున భూమి ఆన్ లైన్ చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. మా పట్టాలు మాకు ఇప్పించాలని, మా భూములు ఆన్ లైన్ చేయాలంటూ పేద రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు మాట్లాడారు. 2005లో పేదలకు డి ఫారం పట్టా భూములు 25 సెంట్లు చొప్పున పంపిణీ చేశారని గుర్తు చేశారు. అయితే ఆ భూములు ఆన్ లైన్ చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేయక పోవడంతో వ్యవసాయ పెట్టుబడి సాయం, పంట రుణాలు, ఇతర వ్యవసాయ ప్రభుత్వ పథకాలు వీరికి అందడం లేదన్నారు. ఏ భూములు తగిన సాగునీటి వసతి లేదని వెంటనే బోర్లు సౌకర్యం కల్పించాలన్నారు. పంగిడిగూడెం డీ-ఫారం భూముల లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.సుభాష్ చంద్రబోస్, మానుకొండ వీర్రాజు, వి.కొండమ్మ, డి. లక్ష్మి,ఎల్.కనకమ్మ, బి.కుమారి డి.ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## క్రియాశీల సభ్యులు రిటైర్డ్ ఆర్ఎంఓ వైద్యులు డాక్టర్ మద్దుకూరికి

# పలువురు ప్రముఖులు నివాళులు





**దెందులూరు జనవరి 20 నవభూమి** విద్య వైద్యం సేవా రంగాల్లో విశేషమైన సేవలందించిన జనసేన పార్టీ క్రీయశీల సభ్యులు స్వర్గీయ రిటైర్డ్ ఆర్ ఎం ఓ వైద్యులు డాక్టర్ స్వర్గీయ మద్దుకూరి చంద్రశేఖర్ మృతి చెందడం చాలా బాధాకరమని అలాంటి వ్యక్తి సమాజానికి ఎంతైనా అవసరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు ముక్కాల పార్థసారథి అన్నారు. ఏలూరులోని క్రాంతి కళ్యాణమండపంలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు లాయర్లు డాక్టర్లు ఉన్నతాధికారులు పాల్గొని జనసేన క్రియ శీలక సభ్యులు స్వర్గీయ డాక్టర్ మద్దుకూరి చంద్రశేఖర్ గారుచేసిన సేవలను కొనియాడారు. చంద్రశేఖర్ చిత్రపటానికి జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన జనసేన నాయకులు కరాటం రాంబాబు. జనసేన నాయకులు జయ మంగళ వెంకటరమణ . బీసీ సంఘం నాయకులు జిల్లా పరిషత్ చైర్మన గంట ప్రసాద్ రావు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి శ్రీరాములు . మాల మహాసేన నాయకులు తో పాటు జనసేన తెలుగుదేశం భాజపా ముఖ్య నాయకులు దెందులూరు నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకురాలు కొఠారు లక్ష్మి గారి తండ్రి. మరియు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషుకు మామగారైన మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ లో పలువురు నివాళులర్పించారు. పలువురు దెందులూరు నియోజకవర్గం.జనసేన ముఖ్య నాయకులైన కొఠారు ఆదిశేషు .లక్ష్మి దంపతులను పలువురు ప్రముఖులు పరామర్శించి సానుభూతి తెలిపారు. మద్దుకూరి చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ భాజాపా పార్టీతోపాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు







## దెందులూరు ఆర్ సీఎం చర్చి ఆధ్వర్యంలో బైబిల్ క్విజ్ పోటీలు





**దెందులూరు .జనవరి 20 నవభూమి** ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులందరికీ ఆధ్యాత్మిక చింతన విద్య సత్ప్రవర్తన నిరంతర సాధన కలిగి ఉండాలని దెందులూరు ఆర్సీఎం చర్చి విచారణ గురువు దెందులూరు చర్చి ఫాదర్ రెవ జి అమన్ రాజా అన్నారు .ఒకటి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం దెందులూరు ఆర్సీఎం చర్చిలో బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహించారు పోటీల్లో నాలుగు గ్రూపులు విద్యార్థులు పాల్గొనగా మూడు గ్రూపులు విద్యార్థులు విజయం సాధించారు విజేతలకు త్వరలో బహుమతులు అందజేస్తామని ఫాదర్ అమ్మన్ రాజా తెలిపారు

## కియా పరిశ్రమ రాకతో వేలాదిమందికి ఉపాధి

### కియా సెల్ఫీ స్పాట్ వద్ద సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న మంత్రి సవిత

**అనంతపురం నవభూమి** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం ఎర్రమంచి గ్రామ వద్ద కియా కంపెనీ ఎదురుగా సెల్ఫీ స్పాట్ వద్ద సుందరీ కరణ పనులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూర దృష్టితో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ రాకతో వేలాది మంది నిరుద్యోగులకుఉద్యోగ ఉపాధి లభించాయన్నారు.గొల్లపల్లి రిజర్వాయర్ రావడంతో వేలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు సమస్య తీరిందని , మంత్రి సవితమ్మ తెలిపారు. జాతీయ రహదారి కావడంతో ఇటువైపు వెళు తున్న ప్రయాణికులు కీయా కంపెనీ వద్ద సెల్ఫీ తీసుకుంటున్నారు. మరింత సుందరీకరణ చేయాలనే ఉద్దేశంతోనే పనులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇంటి,ఆస్తి పన్నులు వసూళ్లు చేపట్టండి

- సుమారు రూ.5 కోట్లు నిధులు వెనక్కి వెళ్లడంతో పుట్టపర్తి మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం
- మున్సిపాలిటీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటునివ్వండి
- రోడ్లు, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వండి





**అనంతపురం జనవరి 20 నవభూమి** పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి తగిన ఆదాయ వనరులపై దృష్టి పెట్టాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి మునిసిపాలిటీ అభివృద్ధిపై సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , పుట్టపర్తి మున్సిపాలిటీలో సుమారు 10 కోట్లకు పైగా ఆస్తి ,ఇంటి, నీటి పన్నులు బకాయి ఉన్నప్పటికీ అధికారులు కార్యాలయం లో కూర్చొంటే ఎలా వసూళు అవుతాయని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో మనం జీతం తీసుకొని ప్రజల కోసం పని చేయకపోతే సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఇకపై మున్సిపల్ అధికారులు ప్రభుత్వానికి ప్రజల నుంచి రావాల్సిన అన్ని పన్నుల వసూళ్లు పై దృష్టి సాధించి పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.10 కోట్లు స్వచ్ఛ భారత్ నిధులు ఖర్చు చేయకపోవడంతో వాటిని అప్పటి ప్రభుత్వం ఇతర వాటికి ఖర్చు పెట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ మధ్య కాలంలో తిరిగి రూ.5కోట్లు సకాలంలో ఖర్చు చేయకపోవడంతో పాటు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల అవి వెనక్కి వెళ్లడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నుంచి రూ.5 కోట్లు ఆదాయం రావాల్సి ఉందని ఎందుకు వాటిపై అధికారులు దృష్టి సారించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అధికారులకు పాలనపై ఏ మాత్రం పట్టు లేకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. మున్సిపాలిటీ ఆస్తులు ప్రజల ఆస్తి అని వాటిని రక్షించాలని సూచించారు. భవిష్యత్ లో ఇకపై పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను హెచ్చరించారు. శిల్పారామం కాలనీలో 40 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులు, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. అంతే కాకుండా పుట్టపర్తి పడమర గేట్ వద్ద గుంతలమయం అయిన రోడ్డును రూ.40 లక్షల పుడా నిధులతో నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,సంబంధిత అధికారులకు సూచించారు. సత్యమ్మ గుడి వద్ద వర్షపు నీళ్లు నిల్వ లేకుండా చూడాలని కోరారు. పుట్టపర్తి లో అనధికార నిర్మాణ కట్టడాలు, లే ఔట్స్ యజమానులకు నోటీసులు జారీ చేసి అధికారికంగా వాటిని క్రమబద్ధీకరణ చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,మున్సిపల్ డీ ఈ నరసింహ మూర్తి, పుడా అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి కుంటలో పడి ఇద్దరు విద్యార్థుల మృతి

- నీళ్లు తాగడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి చనిపోయిన వైనం
- ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థుల మృతితో గ్రామంలో విషాదం



**కోసిగి.జనవరి20(నవభూమి )** వివిధ పాఠశాల లో చదువుకుంటున్న ఇద్దరు అక్క, తమ్ముడు సంక్రాంతి సెలవులు కావడంతో గొర్రెలు మేపడానికని వెళ్లి దాహం తీర్చుకోడానికి నీటి కుంట దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడిమృతి చెందిన సంఘటన కోసిగి మండలం జంపాపురం గ్రామంలో సోమవారంనాడు మద్యాహన్నాం చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు జంపాపురం గ్రామం దుబ్బమ్మ గెరి కి చెందిన కురువ పద్మావతి,పెద్ద నరసింహులు దంపతులకు ముగ్గురు సంతానం. ఇందులో ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి.అయితే వీరందరూ వివిద పాఠశాలలో చదువుతున్నారు.పెద్ద అబ్బాయి దేవేంద్ర కోసిగి మౌంట్ కార్మెల్ స్కూల్లో 8 తరగతి చదువుతున్నాడు. నీటికుంటలో పడి మృతిచెందిన విద్యార్థిని. నరసమ్మ ఎమ్మిగనూరు గర్ల్స్ హైస్కూల్లో 7 వ తరగతి చదువుతోంది, అలాగే మృతి చెందిన ఆమె తమ్ముడు రఘువరన్ స్థానికంగా ఉండే జంపాపురం బసవేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 5 వతరగతి చదువుతున్నాడు. అయితే వ్యవసాయ కుటుంబం కావడంతో వీరికి నాలుగు గొర్రెలు రెండు కోడెదూడలు కూడా ఉన్నాయి.ఇంటి దగ్గర తల్లిదండ్రుల కు కొట్టం వేసుకునే పనులు ఉండడంతో సంక్రాంతి సెలవులకు వచ్చిన నరసమ్మ, తమ్ముడు రఘువరన్ లను తల్లిదండ్రులు గొర్రెలు మేపడానికి వెళ్లమన్నారు. వారు ఎస్ కొట్టాల వైపు వెళ్లి ఎర్రనేల కుంటలో నీళ్లు తాగడానికని ప్రయత్నించి ఒకరి తరువాత ఒకరు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందారు.చుట్టుపక్కల ఉన్న పశు వుల కాపరులు ఇచ్చిన సమాచారం మేరకు గ్రామస్తులు నీటి కుంటలో వెతుకగా అక్క తమ్ముడి మృతదేహాలు బయట పడ్డాయి..దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంక్రాంతి సెలవులు ముగిసినప్పటికి మొదటిరోజు కావడంతో క్లాసులు జరుగవని భావించి బడులకు వెళ్ళకుండా గొర్రెలు మేపడానికని వెళ్లి మృత్యువాత పడ్డారని గ్రామస్తులు తెలిపారు.ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న అక్కా, తమ్ముడు అకాల మృతి చెందడంతో కుటుంబంలోను, గ్రామంలో ను తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.విషయం తెలుసుకున్న కోసిగి ఎస్సై చంద్రమోహన్ జంపాపురం గ్రామానికి వెళ్లి జరిగిన సంఘటన ను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అలాగే అక్కా తమ్ముడు మృతి చెందిన ఎర్రనేల నీటి కుంటను కూడా పరిశీలించినట్లు తెలిసింది.కొంతమంది అక్రమార్కులు వంకలోని గరుసును తోలడం తో పెద్ద గుంత ఏర్పడి ఈ రోజు ఇద్దరు మృతి కారణమైందని గ్రామస్తులు వాపోతున్నారు.



# ప్రతి కుటుంబానికి 100 రోజుల జాతీయ ఉపాధి హామీ పథకం పనులు

## మండలంలోని 17 పంచాయతీల్లో పనులు ప్రారంభం

## ఉపాధి హామీ పథకం ఏపీవో దశరథ రాంజీ వెల్లడి



**దెందులూరు–నవభూమి:** దెందులూరు మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను ప్రారంభించడం జరిగిందని ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించడంతోపాటుగా తలసరి కూలి 300 రూపాయలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల ద్వారా నేరుగా అందించడం జరుగుతుందని దెందులూరు జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ సిరిగిబత్తిన దశరథ రామ్ జి అన్నారు సోమవారం దెందులూరు ఉపాధి హామీ పథకం కార్యాలయంలో రాంజీ మాట్లాడుతూ మండలంలో 40 మినీ గోకులం చెట్లు మంజూరు కాగా వాటిలో ఇప్పటికే 20 మినీ గోకులం పనులు పూర్తయ్యాయని అన్నారు ఈ మూడు రోజుల్లో మండలం మొత్తం మీద 1465 మందికి ఉపాధి హామీ పథకం పనులకు డిమాండ్ ఇవ్వగా వాటిలో 1145 మంది పనులకు వచ్చారని అన్నారు అనంతరం పలు గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ టీఏలు ఫాతిమా శ్రావణ్ బి ఎఫ్ టి లు దీప్తి దుర్గా సారధిలతో కలిసి పనులను పరిశీలించారు

# ఏపీ ఎఫ్‌సిసిఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా మేకల ఓం ప్రకాష్ ఎన్నిక



**కోసిగి జనవరి20 నవభూమి.** ఏపీ ఎఫ్ సి సి ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా మేకల ఓం ప్రకాష్ ఎన్నిక కావడం పట్ల కోసిగి ప్రజలు ,స్నేహితులు ,శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.కోసిగి గ్రామంలో గత 8 సంవత్సరాలు గా 16 మంది చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు ఉన్నారు. కర్నూల్ జిల్లా వైస్ చైర్మన్ గా ఓం ప్రకాష్ కొనసాగుతూ వారి యొక్క సేవలు గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా కోసిగి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త మేకల ఓం ప్రకాష్ ను ఎన్నుకున్నారు. ఓం ప్రకాష్ ఆదోని లయన్స్ క్లబ్ యాక్టివ్ మెంబర్ గా ఇతర సేవా కార్యక్రమాలు చేస్తూ , సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా ఉండడం, గత 35 సంవత్సరాలుగా కోసిగి గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి దేవాలయం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.ఆయన సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఆయనకు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ అవకాశం కల్పించారు. ఆయనతోపాటు సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఇతర సభ్యులు ,ఆయన స్నేహితులు, తొగట వీర క్షత్రియ కుల బాంధవులు సన్నిహితులు, శ్రేయోభిలాషిహర్షం వ్యక్తం చేశారు.

# కొండలరావుకి నివాళులర్పించిన నాయకులు

**అమలాపురం నవభూమి.** సాకుర్రు గున్నేపల్లి మాజీ ఉప సర్పంచ్ గోసంగి గోపాలం తండ్రి గోసంగి కొండలరావు స్వర్గస్తులయ్యారు ఆయన కుటంబానికి సంతాపం తెలియజేసిన మాజీ మండల ప్రెసిడెంట్ బొర్రా ఈశ్వర్రావు మద్దింశెట్టి ప్రసాద్ అడపా లక్ష్మణ్ మరియు గున్నేపల్లి యూత్ పాల్గొన్నారు



# విద్యతోనే మీ భవిష్యత్తుకు బంగారు బాట



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం జనవరి 20 నవభూమి** విద్యతోనే మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుక్కపట్నం లో ఉన్న బీసీ సంక్షేమ బాలికల వసతి గృహాన్ని పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , రాష్ట్ర బడ్జెట్లో కూటమి ప్రభుత్వం విద్య కోసం రూ.29 వేల కోట్ల కు పైగా కేటాయించి విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేసారని తెలిపారు.అందుకు చంద్రబాబు, నారా లోకేష్ కు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుక్కపట్నంలో మహాత్మ జ్యోతిబా పూలే బిసి సంక్షేమ బాలికల వసతి పాఠశాలకు ప్రభుత్వం నుంచి తగినంత నిధులు తీసుకొచ్చి వాటిని అతి త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నూతన గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న విద్యాసంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు.విద్యతోనే మనిషికి తగిన గుర్తింపు :మాజీ మంత్రి డాక్టర్ పల్లె....విద్య తోనే ప్రతి మనిషికి తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా సంక్షేమాభివృద్ధికి పెద్దపీత వేశారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో గత ప్రభుత్వంలో విద్యార్థుల పెండింగ్ సంక్షేమ బకాయిలు పూర్తిగా చెల్లించేలా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అదే విధంగా బుక్కపట్నం నల్లగుంట్ల పల్లి వద్ద కోటి 50 లక్షలతో బీసీ గురుకుల బాలికల పాఠశాలకు ప్రభుత్వం మంజూరు చేసిందని గత వైసీపీ ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిధులు విడుదల చేయలేదని తెలిపారు అది త్వరలో మిగతా నిధులు విడుదల చేసి నూతన గురుకుల బాలికల పాఠశాలను నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. విద్యార్థులు సంక్షేమం కోసం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విరాళం అందించిన రూ. 50 వేల రూపాయల విలువచేసే ఫ్యాన్లు ,ప్రజెక్టర్ ,ఇన్వర్టర్ పరికరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా మహాత్మ జ్యోతి బా పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మెల్యే మాజీ మంత్రి శాలువతో సన్మానించి సత్కరించారు. నూతన పాఠశాల గదులను ,మరుగు దొడ్లు ను ఎమ్మెల్యే పరిశీలించారు.

# జిల్లాలో 54 టీములు ఏర్పాటు

◆ 31 వరకు పశుఆరోగ్య శిబిరాలు ◆ జిల్లా పశు వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ గోవిందరాజు

**దెందులూరు. జనవరి 20 నవభూమి** ఏలూరు జిల్లాలో మండలానికి రెండు టేబుల్ చొప్పున 54 టీములు ఏర్పాటు చేయడం జరిగిందని పశు ఆరోగ్య శిభిరాలు జనవరి 20 వ తారీకు నుండి 31 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని ఏలూరు జిల్లా పశు వైద్య శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ గోవిందరాజు అన్నారు. సోమవారం దెందులూరు పశువైద్య శాఖ ఏలూరు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిభిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, అదేవిదంగా లేగదూడలకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుంది. అంతే కాకుండా అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స చేయటం, గర్భకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు, తిరగపొర్లు పశువులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తున్నామన్నారు దీంతో పాటుగా పదనాలుగు మండలాల్లో లేగదూడల అందాల పోటీలు నిర్వహిస్తున్నాం. పాడి రైతులను ఉత్సాహపరిచేందుకు, లేగదూడల పెంపకం పట్ల అవగాహన కలిగించేదుకు ఈ లేగదూడల అందాలప్రదర్శనని ఏర్పాటు చేస్తున్నాము. ఈ అందాలప్రదర్శనకు విచ్చేసిన అన్ని లేగదూడలకు ఖనిజమిశ్రమ లవణాలుగల పేకట్లను ఎదుగుదలకు పనికొచ్చే మందులను ఇవ్వడమే కాకుండా, అందాలప్రదర్శనలో గెలిచిన లేగదూడల రైతులకు బహుమతులు అందజేస్తున్నాం. ఈ కార్యక్రమ నిర్వహనకు జిల్లాలో గల 27 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేసాము. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారు. ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కరపత్రాలు ఏర్పాటు చేయడమైనది. జిల్లాలో గల.... గొర్రెలు మేకలకు..... పాడి పశువులకు... లేగదూడలకు ఈ పశు ఆరోగ్య శిభిరాల ద్వారా లబ్ధి చేకూరనుంది. జిల్లావ్యాప్తంగా అన్ని పశు వైద్యశాలల్లో ఉద్యోగులు అజ్ఞాత భావంతో పశువైద్యాభివృద్ధి బలోపేతం వ్యాధుల నివారణ లక్ష్యంగా వైద్య సేవలు కాలాన్ని కతీతంగా వైద్య సేవలు అందించే పశువైద్య సిబ్బందికి రైతులు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో గల రైతు సోదరులందరు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని జిల్లా జాయింట్ డైరెక్టర్ గోవిందరాజు కోరారు.



# మలకచర్లలో రీరెవెన్యూ సర్వేపై గ్రామసభ ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న దెందులూరు తాసిల్దార్ సుమతి రెవెన్యూ, కూటమి సభ్యులు**







**దెందులూరు జనవరి 20 నవభూమి** గ్రామ గ్రామాన పూర్తిస్థాయిలో రెవిన్యూ భూములు సంబంధించి రీ రెవెన్యూ సర్వే నిర్వహించేందుకు గ్రామాల్లో అవగాహన ర్యాలీలను నెరవేస్తున్నామని దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతి అన్నారు. సోమవారం దెందులూరు మండలం రామారావు గూడెం శివారు మలకచర్ల గ్రామంలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన రి సర్వే లో భాగముగా దెందులూరు మండలం, మలకచెర్ల గ్రామమునను పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని తహశీల్దార్, దెందులూరు వారి ఆధ్వర్యములో రీ సర్వే గ్రామ సభ మరియు ర్యాలీ నిర్వహించి సదరు రైతులకు రీ సర్వే పై అవగాహన కల్పించియున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వత నేని సుబ్బారావు. బాలిన కామేశ్వరరావు. కొండా బ్రహ్మయ్య. పేరం ఏసుదాసు. వీరబోయిన వీరన్న. కొత్తపల్లి రాము (రాంబాబు). పలువురు టిడిపి జనసేన భాజపా కూటమి సభ్యులు రెవెన్యూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు

# రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు సన్మానం

**అనంతపురం జనవరి 20 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం, చెన్నేకొత్తపల్లి మండలం, ప్యాదిండి గొర్రెలు - మేకల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షురాలుగా ఎన్నికైన ఎం గంగమ్మ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పీ .పోతులయ్య, డైరెక్టర్లుగా ఎన్నికైన మురళి, రమేష్, లక్ష్మీనరసమ్మ, ఉమాదేవి, రామచంద్ర తదితర నాయకులు, రాప్తాడు శాసనసభ్యురాలు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలసి బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వీరోచితంగా పోరాడి తెలుగుదేశం పార్టీని సాధారణ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేస్తున్నారన్నారు. గత 30 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాప్తాడులో గెలిపిస్తున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలు చేసిన సేవలు మరువలేని వని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## రుచికి శుచికి మారుపేరు

# “కేఫ్ నిలోఫర్ టీ”

- ఆహా ఏమి రుచి అంటూ.. కేఫ్ నిలోఫర్ టీని రుచి చూసిన ప్రజలు
- ఈ డెమోలో కేఫ్ నిలోఫర్ టీ కోసం ఎగబడ్డ ప్రజలు
- అందరికీ అందుబాటులో “కేఫ్ నిలోఫర్ టీ పొడి”
- గాంధీ బొమ్మ సెంటర్లో “కేఫ్ నిలోఫర్ టీ” డెమో







**నెల్లూరు,జనవరి 20, నవభూమి. :**కేఫ్ నిరోఫర్ కంపెనీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో కేఫ్ నిరోఫర్ టీ డెమో సెంటర్ ని ఏర్పాటు చేశారు.కేఫ్ నిలోఫర్ టీ,కేఫ్ నిలోఫర్ బిస్కెట్లని ఉచితంగా ఏర్పాటు చేసిన టి,బిస్కెట్ డెమో రుచి చూడటానికి ప్రజలు ఎగబడ్డారు.కేఫ్ నిలోఫర్ టీ ఆహా ఏమి రుచి అంటూ.. ప్రజలు టీ తాగి.. మంచి క్వాలిటీ రుచికరమైన టి అని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చెర్రీ ఎంటర్ప్రైజెస్,కేఫ్ నిలోఫర్ టీ పొడి నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్ తన్నీరు మస్తాన్ కుమార్ మాట్లాడుతూ కేఫ్ నిలోఫర్ టీ పొడిని హైదరాబాదులో సుమారు 40 సంవత్సరాల నుంచి ప్రజలు ఆదరిస్తున్నారు.కేఫ్ నిలోఫర్ టీ పొడిని నెల్లూరు జిల్లా ప్రజలకు రుచి చూపించాలనే ఉద్దేశంతో నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో కేఫ్ నిలోఫర్ టీ డెమో ను ఏర్పాటు చేసి ప్రజలకు రుచి చూపించడం జరిగిందన్నారు.కేఫ్ నిలోఫర్ టీ తాగిన ప్రజలందరూ.. టీ బాగుందని సంతోషం వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు.కేఫ్ నిలోఫర్ టీ పొడి కొనుగోలు చేసిన కస్టమర్లకి కేఫ్ నిలోఫర్ బిస్కెట్ గిఫ్ట్ ప్యాకింగ్ ని ఉచితంగా అందజేశామన్నారు.కేఫ్ నిలోఫర్ టీ పొడి 100 గ్రాములు,250 గ్రాములు,500 గ్రాములు ప్యాకింగ్ అందుబాటులో ఉందని... ఈ టీ పొడి కావలసినవారు నెల్లూరు నగరంలో ఉన్న స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో ఉన్న చెర్రీ ఎంటర్ప్రైజెస్ లో అందుబాటులో ఉందన్నారు.త్వరలో నగరంలోని అన్ని షాపుల్లో ఈ టీ పొడిని అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కేఫ్ నిలోఫర్ నెల్లూరు జిల్లా సేల్స్ ఆఫీసర్ నేతాజీ,నీలోఫర్ టీం,తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లలో సమయపాలన పాటించండి

- నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ





**నెల్లూరు,జనవరి 20,నవభూమి::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లో సమయపాలన పాటించాలని కమిషనర్ సూర్య తేజ నిర్వాహకులను ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 19వ డివిజన్ శ్రీహరి నగర్, ముత్యాల పాలెం, రామలింగాపురం ప్రాంతాల్లో అధికారులతో కలిసి కమిషనర్ పర్యటించారు.రామలింగాపురం అన్న క్యాంటీన్ ను సందర్శించి అల్పాహారం నాణ్యత, రుచి పరిశీలించిన అనంతరం ప్రజలకు కమిషనర్ స్వయముగా వడ్డించారు.ఈ సందర్భంగా క్యాంటీన్ నిర్వహకులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క క్యాంటీన్లో మూడు షిఫ్ట్ లకు గాను ఏడు మంది సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.అవసరమైన మేరకు సిబ్బందిని వెంటనే నియమించుకుని విధులు కేటాయించాలని ఆదేశించారు.మూడు పూటలా క్యాంటీన్ మొత్తాన్ని శుభ్రం చేసి పరిశుభ్రమైన వాతావరణం లోనే ప్రజలకు ఆహారాన్ని వడ్డించాలని కమిషనర్ ఆదేశించారు.నగరపాలక సంస్థ చెందిన ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని,స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రైవేటు వ్యక్తుల స్థలాలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయమని ఆదేశించారు.డ్రైన్ కాలువల పూడికతీత,సిల్ట్ తొలగింపు, జంగల్ క్లియరెన్స్ వంటి పనులను నిరంతరం డివిజన్ పరిధిలో చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ముత్యాల పాలెం ప్రాంతంలో సీసీ రోడ్డు ఎక్స్టెన్షన్ కొరకు నిర్మాణ అంచనాలను సిద్ధం చేయమని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి తొలిదశలోనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.విధుల్లో నిర్లక్ష్యంగా,వ్యవహరించినందుకు,ఆదేశించిన పనులను నిర్వహించినందుకు స్థానిక డివిజన్ పరిధిలోని ఫిట్టర్, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధి మదన్ కుమార్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య,వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, రెవెన్యూ అధికారి ఇనాయతుల్ల,ఈఈ శేషగిరి రావు,సచివాలయ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**మృతి చెందిన రాజేశ్వరి కుటుంబానికి అండగా ఉంటాం**

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**అనంతపురం జనవరి 20 నవభూమి** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయతీలోని నారాయణపురం గ్రామానికి చెందిన దేవినేని చిరంజీవి భార్య దేవినేని రాజేశ్వరి ఆదివారం అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజేశ్వరి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. అలాగే అదే గ్రామంలో కుంటిమద్ది లోకేష్ అనారోగ్య కారణాల వల్ల 20 రోజుల క్రితం మృతి చెందారు.ఈ సమాచారాన్ని తెలుసుకొని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు బైరాపురం సర్పంచ్ రవి, కిష్టప్ప ,మాజీ ఎంపీటీసీ సురేష్ ,టీడీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్‌లో కనీస సౌకర్యాలు ఫుడ్ సేఫ్టీ లేదు

**గుడివాడ నవభూమి. :** గుడివాడలో ఏర్పాటు చేసిన వినాయక ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నందు కనీస సౌకర్యాలు, ఫుడ్ స్టాల్స్ నాణ్యత గురించి యువ న్యాయవాది, సామాజిక కార్యకర్త, హేమంత్ కుమార్ అల్లూరి ఈరోజు గుడివాడ కమీషనర్ గారికి వినతిపత్రం ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 1, 2025న ప్రారంభించిన ఎగ్జిబిషన్ ఫెయిర్ నందు గతంలో లేని విధంగా అత్యధికంగా టికెట్ రేటు పబ్లిక్ నుండి వసూలు చేస్తు అక్కడ కనీస వసతులు ఏర్పటు చేయకపోవడం సరికాదన్నారు. చాలా ముఖ్యముగా ఎగ్జిబిషన్ ఫెయిర్కు వచ్చు వారికి ఇబ్బంది కలుగకుండా మొబైల్ టాయిలెట్లు మరియు తాగునీరు వెంటనే ఏర్పాటు చెయ్యాలనన్నారు. అలాగే అక్కడ ఫుడ్ స్టాల్స్ లో అమ్ము ఆహార నాణ్యత తనిఖీ జరపాలని, ప్రజల ఆరోగ్యం మొదటి ప్రాధాన్యతగా అధికారులు వ్యవహారించాలని, మెడికల్ కిట్, అగ్ని ఆర్పే పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. గత కొద్ది రోజులుగా ఎగ్జిబిషన్ ఫెయిర్కు వెళ్ళు జనభా పెరిగారని, అక్కడ అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసు గస్తీ అవసరమనన్నారు. సదరు ఎగ్జిబిషన్ ఫెయిర్ నందు ఇతర ఉల్లంఘనలను కూడా తనిఖీ చేసి తగు చర్యలు తీసుకుని అక్కడ సందర్శకులకు మేలు చేయాలన్నారు.




## వైసీపీలో పనిచేసే

# ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం

- జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలి





**అనంతపురం జనవరి 20 నవభూమి** రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం , కనగానపల్లి మండలం ఈ రెండు మండలాల సంబంధించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం పై మాజీ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.మాజీ ఎమ్మెల్యే రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ లో కష్టపడే ప్రతి ఒక్కరినీ గుర్తించి ప్రాధాన్యత కలిపిస్తాం పార్టీకి అనుబంధం కమిటీలో విభాగాలు బలమై శక్తిగా తయారు కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే నాయకత్వం బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని. రాజకీయాల్లో ఉన్న వారెవరైనా ప్రజల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. పార్టీకి సంబంధించినకమిటీ విభాగాలు సైన్యంలా పని చేయాలన్నారు. కూటమి నేతల్లో అప్పుడే విభేదాలు వచ్చాయని.. ప్రతి విషయంలోనూ అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. మరోసారి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం గా, మన పార్టీ అధినేత వై.యస్ జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమంలో గంగుల భానుమతి , మండల కన్వీనర్లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,సర్పంచులు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో

# రెడ్ క్రాస్ సంస్థ సేవలు

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**

**బాపట్ల నవభూమి–** బాపట్ల, జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు ఆపదలో ఉన్న ప్రజలకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని రెడ్ క్రాస్ చారిత్రిక స్థూపాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్లు, విపత్తులు సంభవించి నప్పుడు సహాయ కార్యక్రమాలు అందించడానికి రెడ్ క్రాస్ బృందం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే రెడ్ క్రాస్ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేసి రోజు ప్రజలను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రెడ్ క్రాస్ భవనం క్రింద జనరిక్ మెడికల్ షాపును ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ సలీమా, రెడ్ క్రాస్ చైర్మన్ బట్టు,కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.





## సీనియర్ జర్నలిస్ట్ సాంబశివరావు మృతి పట్ల.. ఎమ్మెల్యే ఏలూరి సంతాపం



**పర్చూరు, జనవరి 20 నవభూమి** చీరాలకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కొల్లిమర్ల సాంబశివరావు మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి చాలా బాధాకరం అన్నారు. సాంబశివరావు మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటు అన్నారు. సుధీర్ఘకాలం పాటు వివిధ దినపత్రికల్లో పనిచేసే మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. సమాజంలో అనేక సమస్యలపై స్పందిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేశారన్నారు. జర్నలిస్టుగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. సాంబశివరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే ఏలూరి ప్రార్ధించారు.

## ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

### అడిషనల్‌ఎస్పీ టి.పి.విజనవరిర్





**బాపట్ల నవభూమి:** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 58 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థకు 199 అర్జీలు

**అమలాపురం. జనవరి20. నవభూమి.** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి ప్రజా సమస్యలపై ప్రజల వద్ద నుంచి 1999 అర్జీలు వచ్చాయని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు ఈ మేరకు ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటిపై అధ్యయన స్వీకరించారు సంబంధిత అర్జీలకు అధికారులు వెంటనే పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు



## కేంద్ర ప్రభుత్వం నయ వంచనకు పాల్పడుంది:సిపిఎం



**మాడుగుల జనవరి 20 నవభూమి** విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్ల రూపాయల సహాయం అందిస్తున్నట్టు ప్రకటించి కేంద్రం ప్రభుత్వ నయ వంచనకు పాల్పడుతుందని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ మేక పోతును బలి ఇచ్చే ముందు దాన్ని ముస్తాబు చేసినట్టే విశాఖ ఉక్కు కు సహాయం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ కు ప్రాణం పోస్తోందని అగ్రహం వ్యక్తం చేశారు.నాలుగు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు విలవిలలాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడని కూటమి నేతలు ఇప్పుడు కేంద్రం నుంచి ప్యాకేజీని తామే సాధించామని సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. పెద్ద ప్యాకేజీని అందిస్తున్నట్టు చెబుతున్న కేంద్రం ఈ సొమ్ము వినియోగానికి సవాలక్ష నిబంధనలు పెట్టిందన్నారు.అందువల్ల ఇందులో ఒక్క పైసా కూడా ఉద్యోగులకు ఈ ప్యాకేజీ సొమ్ము నుంచి జీతాలు చెల్లించ డానికి వీలు లేదన్నారు.కేవలం 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగిన కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ప్లాంట్ కు 15 వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వ దానికి ఎటువంటి షరతులూ విధించ లేదన్నారు. కానీ దానికి పదిహేను రెట్లు విశాఖ స్టీల్ ప్లాంట్ పెద్దదని తెలిపారు.అంటే 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీ వున్న విశాఖ ఉక్కు కు మాత్రం కేవలం 11,440 కోట్ల రూపాయల సహాయం అందిస్తూ సవాలక్ష నిబంధనలు విధించిందని తెలిపారు. పైగా ముడి సరుకులు కొనడానికి కూడా ప్యాకేజీ సొమ్ము వినియోగించరాదని, స్పష్ట మైన ఆదేశాలు ఉన్నాయన్నారు.కేంద్రం అందిస్తున్న ఈ ప్యాకేజీ వెనుక వున్న మతలబును మడత పెట్టి కూటమి నాయకులు ప్రజలను నిలువునా ముంచేయడానికి సిద్ధపడుతుందని అన్నారు. కేవలం విశాఖ ఉక్కును కొనుక్కునే ప్రైవేట్ పార్టీ సౌలభ్యం కోసమే కేంద్రం ఈ ప్యాకేజీ ని ప్రకటించిందన్న విషయం తెలుసుకున్న నాడు తెలుగు ప్రజలు గుండెలు బాదుకోవలసి వస్తుందని అన్నారు. కేంద్రం ప్రకటించిన సాయం కేవలం అంకెల గారడీ తప్ప విశాఖ ఉక్కు రివైవల్ కు ఏ మాత్రం ఉపయోగ పడే అవకాశం లేనే లేదన్నారు.గతంలో ఉక్కు మంత్రిత్వ శాఖ ఇచ్చిన రు.500 కోట్లు ఈక్విటీ, ఆర్థిక శాఖ ఇచ్చిన రు.1,140 కోట్ల రుణాన్ని కలుపుకొని ఇప్పుడు రు.11,440 కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రకటించిందన్నారు.అంటే ఇప్పుడు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ మొత్తంలో గతంలో ఇచ్చిన 1640 కోట్లను కలిపేసిందని తెలిపారు.అంటే ఇప్పుడు ఇవ్వనున్నది రూ.9800 కోట్లు మాత్రమే. ఇది కూడా ఇప్పటికిప్పుడు కేంద్రం ఇవ్వదన్నారు.మార్చి నెలాఖరు లోపల రు.6,800 కోట్లు మాత్రం విడుదల చేస్తారని చెప్పారు.ఇందులో సుమారు రు.5 వేల కోట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు చెల్లించడానికే ఉపయోగించ వలసి ఉంటుందని అన్నారు.ఈ విధంగా కేంద్రం ఇప్పుడు ఇవ్వనున్న రూ.9800 కోట్లలో 2025 డిసెంబరు నాటికి 7,350 కోట్లు రూపాయలు కేవలం బ్యాంకులకే కట్టల్సి ఉంటుందని తెలిపారు.ఇది కాకుండా పాత బాకీల చెల్లింపులు అంటూ రు.1400 కోట్లు టాటా.మరో రు.500 కోట్లు వీఆర్ఎస్ కింద చెల్లించి 600 మంది ఉద్యోగుల్ని ఇంటికి పంపించేయాలని చూస్తుందని తెలిపారు. ఈఏడాది చివరకు ఎలాగూ 1200 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయబోతున్నారని తెలిపారు.వారికి రు. 1500 కోట్లు వరకూ చెల్లించాలని అన్నారు. దీంతో దాదాపు 2 వేల మంది ఉద్యోగులు బైయటకు వెళ్లి పోతారని తెలిపారు.మరో 2000 మంది కాంట్రాక్టు కార్మికుల్ని ఈ ఏడాది చివరి కల్లా తొలగించాల ని , ప్రక్రియ వెంటనే ప్రారంభించాలన్న ఆదేశాలు కూడా కేంద్రం ఇచ్చేసిందన్నారు. ఈమేరకు ఇర్చార్జి సీఎండీ సక్సేనా అప్పుడే 2 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉద్వాసన పలకడానికి కసరత్తు ప్రారంభించేసారని అన్నారు.కేంద్రం ప్రకటించిన 11,440 కోట్ల ప్యాకేజీకి ఇవన్నీ షరతులు అన్న విషయాన్ని ప్రజా ప్రతినిధులు గుర్తు పెట్టుకోవాలి.కానీ ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్యాకేజీ సూపర్ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఇక కేంద్రం ప్రకటించిన రు.11,440 కోట్లలో నాలుగు నెలలగా జీతాలు లేకుండా. అలమటిస్తున్న ఉద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి వీలు లేదని హుకుం జారీ అయ్యింది.అన్నారు అంతే కాదు ముడి సరుకులు కొనడానికి (వర్కింగ్ క్యాపిటల్) కూడా ఈ సొమ్మును వినియోగించడానికి వీలు లేదన్నారు.ప్యాకేజీ సొమ్ము మొత్తం సబ్జెర్స్ పాత బకాయిలు తీర్చడానికి, బ్యాంకు బకాయలు కట్టడానికి, వీఆర్ఎస్ చెల్లింపులకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిందన్నారు. అయితే మరి వర్కింగ్ కాపిటల్ లేకుండా వచ్చే ఆగష్టు నాటికి విశాఖ ఉక్కు ఎలా నడుస్తాయో



కేంద్రంలోని పెద్దలకే తెలియాలి.ముడి సరుకుల కొనుగోలుకు అవసరమయ్యే పర్కింగ్ కాపిటల్క్ ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదన్నారు.కావలసిన స్వంత గనుల విషయం ప్రస్తావించ లేదన్నారు.ఇక విశాఖ ఉక్కు కోసం వేల ఎకరాల భూముల్ని ఇచ్చిన నిర్వాసితుల గురించి అసలు ప్రస్తావనే లేదన్నారు. వారికి ఇవ్వాల్సిన ఉద్యోగాల గురించి ఎటువంటి ప్రకటనా లేదన్నారు.పైగా ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తున్న నిర్వాసితుల్ని తొలగించే ప్రక్రియను మొదలెట్టేశారని ముఖ్యంగా విశాఖ ఉక్కులో నూరు శాతం పెట్టుబడుల ఉప సంహరణకు 2021లో కేంద్ర కాబినెట్ చేసిన తీర్మానాన్ని ఇప్పటికీ రద్దు చేయలేదన్నారు. అంటే విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయబోవటం లేదనే భరోసా లేనే లేదన్నారు. 2021 తీర్మానం రద్దు కానంత వరకూ విశాఖ ఉక్కు మెడపై ప్రైవేటీకరణ కత్తి ఉన్నట్టేనని తెలిపారు.ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, ఉన్న ఉద్యోగుల్ని భారీగా తొలగించి, స్వంత ఘనులు ఇవ్వకుండా, వర్కింగ్ కాపిటల్ లేకుండా, పెట్టుబడుల ఉపసంహరణ తీర్మానాన్ని రద్దు చేయకుండా విశాఖ ఉక్కు రివైవల్ ఎలా అవుతుందో? కూటమి పెద్దలు ప్రజలకు వివరించాలి అని కోరారు.ఇంత పెద్ద మొత్తంలో ప్యాకేజీ ఇచ్చినా విశాఖ ఉక్కు నష్టాల్లో వుంది , గనుక దీన్ని ప్రైవేట్ పరం చేయడం తప్పడం లేదని చెప్పడానికి మాత్రమే ఈ ప్యాకేజీ పాచికను కేంద్రం విసిరిందని అన్నారు.ఇది వంచనా కాదా? ఈ వాస్తలను తెలుసుకోకుండా కూటమి పెద్దలు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరి నిలబడాలంటే ? ప్యాకేజీలు సరిపోవు అన్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలి.విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత ఇనుప గనులు కేటాయించాలి. సొంత బొగ్గు గనులు ఉండాలి.రైల్వే వ్యాగిన్స్ కేటాయించాలి.మూసి వేసిన బ్లాస్ట్ ఫర్నేస్ ని ప్రారంభించాలి.7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ ను పని చేయించాలి. ఉద్యోగుల విఆర్ యస్ ఆలోచన విరమించాలి.సెప్టెంబర్ నుండి బకాయి పడిన ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి.ప్రైవేటు కంపెనీల అప్పులు మాఫీ చేస్తున్నట్లు విశాఖ స్టీల్ అప్పులను మాఫీ చేయాలి.గంగవరం పోర్టులో అదానీ అడ్డంకులు తొలగించాలి. కూటమి ఎంపీల మద్దతుతో ఊపిరి పోసుకున్న మోడీ ప్రభుత్వం ఇకనైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడం ఆపాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## ప్రశాంతంగా రేషన్ డీలర్ల రాత పరీక్ష

**కొవ్వూరు, నవభూమి.** రేషన్‌డీలర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నిర్వహిస్తున్న రాత పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. రాజమ హేంద్రవరం డివిజన్‌కు సంబంధించి గైట్ ఇంజనీరింగ్ కళాశాల, కొవ్వూరు డివిజన్‌కు సంబంధించి ఏబీఎన్ & పీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం డీలర్ల ఎంపికకు 80 మార్కులకు రాత పరీక్షలు నిర్వహించారు. ఫెయిర్ ప్రైస్ షాప్(ఎఫ్.పి షాప్స్) పేరిట పరీక్షలు నిర్వహిం చినట్టు ఆర్‌డీవోలు కృష్ణ నాయక్, రాణి సుస్మిత తెలిపారు. గైట్ పరీక్షా కేంద్రాన్ని రాజమహేంద్ర వరం ఆర్డీవో కృష్ణనాయక్, రాజానగరం తహశీ ల్దార్ జీఏఎల్ఎస్ దేవి ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. రాజ మహేంద్రవరం డివిజన్ పరిధిలోని రాజానగ రం, సీతానగరం, కోరుకొండ, గోకవరం, రంగం పేట, అనపర్తి, బిక్కవోలు, రాజమహేంద్రవరం రూరల్, అర్బన్, కడియం, పది మండలాలకు సంబంధించి 145 దుకాణాలకు 487 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వీరిలో 450 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనట్టు చెప్పారు. కొవ్వూరు ఆర్డీవో సుస్మిత మాట్లాడుతూ కొవ్వూరు డివిజన్ పరిధిలో 9 మండలాల్లో ఖాళీగా ఉన్న 73 రేషన్‌డీలర్లకు గాను 64 షాపుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా 185 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.

## మోద కొండమ్మకు పావు కేజీ వెండి విరాళంగా అందజేసిన మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి



**మాడుగుల జనవరి 20 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి , మాడుగుల గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి పావు కేజీ వెండి నీ విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమం లో మాడుగుల మాజీ ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు , కోడూరు గ్రామ ఉప సర్పంచ్ గెంజి రాజేష్ , పడాల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువతలో నైపుణ్యాభివృద్ధికి.. పీఎం ఇంటర్న్షిప్ పథకంలి

**బాపట్ల – నవభూమి** ప్రధాన మంత్రి ఇంటర్న్షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్షిప్ స్కీమ్ ప్రారంభమైందని జిల్లా నైపుణ్యభివ్రుది అధికారి పి.ప్రణయ్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్షిప్ అవకాశాలు ఉన్నాయి.

ఇంటర్న్షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి. విద్యార్హతల విషయానికొస్తే.. ఇంటర్న్షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా **BA, BSc, BCom, BCA, BBA, BPharm** వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్‌లో నమోదు చేసుకోవాలి అని కోరారు . **https://pminternship.mca.gov.in** వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు అని, ఇంటర్న్షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు.

లివయస్సు: 21–24:లి ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు అని, కావున బాపట్ల జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పి.ప్రణయ్ గారు తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు ,8978886348, 9866537945, 9966919485 నంబర్లను సంప్రదించగలరు.

## ప్రజా సమస్యల అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ సారించాలి





జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల – నవభూమి** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు. మా సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. వినతపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. పీజీఆర్ఎస్ లో 145 అర్జీలు నమోదు అయ్యాయి. జిల్లా పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న "ఉచిత పశు ఆరోగ్య శిబిరాల" గోడ పత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ఈనెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన 2025 సంవత్సరం డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ విడుదల చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు ఉచితంగా భోజనం సదుపాయం కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంచాయతీ శాఖలో 28 అర్జీలు పెండింగ్ లో ఉంటే ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. మున్సిపాలిటీ, వివిధ శాఖల్లోనూ పెండింగ్ లో ఉండడంపై ఆయన ఆరా తీశారు. పెండింగ్ అర్జీలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని, గడువులోగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కుల గణన సర్వేలో వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారంపై వీక్షణ సమావేశం ద్వారా మండల అధికారులతో సమీక్షించారు. బాపట్ల మండలంలో 22 అర్జీలు, బల్లికురవలో ఐదు, చీరాల పట్టణంలో మూడు, గ్రామీణ ప్రాంతంలో నాలుగు అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన 156 అర్జీలను సత్వరమే పరిష్కరిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, సంబంధిత అధికారులకు యాప్ లో నిక్షిప్తం చేయాలన్నారు. అర్జీల పరిష్కారం తదుపరి సంబంధిత ప్రజా ప్రతినిధులకు సమాచారం పంపాలని ఆదేశించారు. ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ లో అర్జీలు ఇవ్వడానికి సుమారు 200 మంది వస్తున్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారిని ఆదేశించారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు రెడ్ క్రాస్ సంస్థ భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ.. మీ ఆరోగ్యాన్ని కాపాడ ుకోవాలని అధికారులకు కలెక్టర్ చెప్పారు. ఈ ఉత్పత్తుల అమ్మకాల కొరకు స్థానిక కలెక్టరేట్ ఆవరణలో నాలుగు స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రాలకు ఉద్యోగుల పేర్లు పంపాలన్నారు. ఇటీవల వరద విపత్తు సమయంలో కష్టపడి పని చేసిన సిబ్బందికి, కార్యాలయాలలో ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించి పేర్లను పంపాలని అదేశించారు. ఎం ఎస్ ఎం ఈ విద్యుత్ సర్వీసుల సర్వేలో మిగిలిపోయిన వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్ పి సి ఐ లింకేజీ, వలస కూలీలు సర్వేలపై సమగ్రంగా సమీక్షిస్తామన్నారు. విశేష సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వ నమోదు బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి మండలంలో 50 మందికి తగ్గకుండా ఎండిఓలు సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరూ రూ.1, 100లు చెల్లించేలా ఎండిఓలు చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ లో చేరిన వారికి జీవితకాల సభ్యత్వ కార్డును అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొనరు

## అసంఘిటిత రంగ కార్మికులందరికీ ఉచిత ప్రమాద బీమా

**బాపట్ల – నవభూమి** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ పోర్టల్ ద్వారా ప్రమాద బీమా ఉచిత సభ్యత్వ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. 16 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారంతా పేర్లు నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు, రిక్షా కార్మికులు, ఇళ్లలో పని చేసేవారు, మత్స్యకారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు, ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్ సభ్యత్వం లేని వారు, ఆదాయ పన్ను పరిధిలోకి రానివారంతా అర్హులేనన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. పేర్లను నమోదు చేసుకోదల్చినవారు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, కార్మిక శాఖ కార్యాలయంలోనూ, లేదా నేరుగా %వంస్త్రతీఖఎ.ఖజూ.స్త్రశీజ.×అ% ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. పేర్ల నమోదుకు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డునకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ ను వెంట తీసుకువెళ్లాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు పంపగానే సభ్యత్వం పొందినట్లు యు ఏ ఎన్ నెంబర్ వస్తుందన్నారు. ఈ నెంబర్ ను అసంఘిటిత రంగ కార్మికులు భద్రపరుచుకోవాలన్నారు. లబ్ధిదారులకు సామాజిక భద్రతతో పాటు ఇతర సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించినా, పూర్తి అంగవైకల్యం ఏర్పడినా రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. పాక్షికంగా అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం వస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందన్నారు. వలస కార్మికులైన వారు ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డు పొంది ఇక్కడ జీవనం సాగిస్తుంటే జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా రేషన్ కార్డు పొందే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఏదైనా ప్రమాదానికి, విపత్తునకు గురైతే డి.ఆర్.డి.ఏ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో యు.ఏ.ఎన్ నెంబర్ ను తెలియజేయాలన్నారు. ఈ పథకం కింద 4,81,711 మందికి బీమా వర్తింప చేయాలని లక్ష్యాలను నిర్దేశించినట్లు వివరించారు. ఇప్పటికే 2,97,169 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 1,84,542 మంది అసంఘటిత కార్మికులను నమోదు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత కార్మికులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

